ఈవారం 'సరసం'

# తీరని కోరిక తీరినవేళ

– సూరేపల్లి విజయ



"ఎలా చచ్చిపోదాం?" అడిగింది అర్పిత.

"నాకేం తెలుసు...నాకేమైనా చావడంలో ఎక్స్‌పీరియెన్స్ వుందా?" కోపంగా అన్నాడు అనిరుద్ర.

"అంటే నాకుందనా నీ వుద్దేశం" అర్పిత రైజయింది.

"అబ్బబ్బ సుఖంగా చావడం కూడా కష్టమైంది" నిష్టూరంగా అన్నాడు అనిరుద్ర.

"ఇంతటి అందగాడికి ఆదొక్కటే తక్కువ" అంది ఎకసెక్కంగా అర్పిత.

వాళ్ళిద్దరూ భార్యా భర్తలు.

పెళ్ళయి సంవత్సరం కూడా కాలేదు.

అర్పిత అందంగా, భావుకత నిండిన శిల్పకారుడి చేతిలో రూపుదిద్దుకున్న గ్రీకు శిల్పంలా బ్రహ్మదేవుడు శృంగార సమయంలో నగుమోముతో ఊపిరి పోసిన పోత పోసిన పసిడి బొమ్మలా వుంటుంది. ఆమె కళ్ళలో సెక్సీనెస్, వాయిస్‌లో హస్కీనెస్ పెదవులు విచ్చుకోవడంలో కొంటెతనం, ముడత పడే నడుములో జాణతనం ఎక్కడ ఏ భాగాన్ని మీటినా శృంగారమే కనిపిస్తుంది. అంత అందంగా వుండే అర్పితకు అంతకన్నా అందమైన మనసున్న భర్త రారాజు. కానీ ఆదేం విచిత్రమో, ఇద్దరికి ఒకరంటే ఒకరికి పడదు. ఎడ్డెమంటె తెడ్డమనే రకం... అవునంటే కాదని...కాదంటే అవునవే టైపు.

మొదటి రాత్రి పాల గ్లాసుతో వచ్చిన అర్పితని చూసి తెల్లచీరలో ట్రాన్స్‌పరెన్సీగా చూసి ప్లాటయి, దగ్గరికి వెళ్ళి నడుం మీద చేయేసాడు. ఆ నడుము ముడతను ముద్దెట్టుకోవాలని, తాపీగా పాలగ్లాసుతో పాలు గడగడ తాగి "చాల్లే సంబడం నాకిలాంటివి యిష్టముండవు..." అంది అతడ్ని తోసుకుని మంచందగ్గరికెళ్ళి.

"మరి ఎలాంటివి యిష్టం వుంటాయి. ఫస్ట్ నైట్ అష్టచెమ్మ, చెస్ లాంటివి ఆడుకోవడం యిష్టమేనా?" కసిగా అన్నాడు అనిరుద్ర.

అర్పిత మాత్రం ఏం మాట్లాడకుండా అటు తిరిగి పడుకుంది. ఆ భంగిమలో మరింత ముద్దొచ్చింది. వెంటనే వెళ్ళి ఆమె పక్కనే పడుకుని నడుం మీద చేయివేసి "అర్పీ డియర్" అన్నాడు తమకంగా.

"ఏంటి...నేనేమైనా కుక్కపిల్లనా... యిదిగో చెబుతున్నా...యిలాంటి తింగరిబుచ్చి వేషాలేస్తే అరుస్తా" అంది వార్నింగిస్తూ.

అంతె నోటికి గోద్రెజ్ తాళం వేసుకున్నాడు. ఏ అర్థరాత్రో కనికరించి... మంచి నిద్రలో వున్న అనిరుద్రని లేపి "ఏంటి...ఫస్ట్ నైట్ గుర్రుపెడుతున్నావు. ఏమైనా చేసేది వుందా? లేదా?" అని అడిగింది.

బిత్తరపోయి ఆలస్యమైతే ఆమె మనసు మారుతుందేమోనన్న భయంతో చెమట్లు కక్కుతూ సృష్టికార్యాన్ని అఘమేఘాల మీద పూర్తి చేసాడు.

ఇవ్వడతనికి తృప్తిగా వుంది. ఈ రోజు కోటా పూర్తయింది. మళ్ళీ రెండ్రోజులు దాకా రావద్దు" అంటూ మరో ఆర్డినెన్స్ జారీ చేసింది. బిక్కచచ్చిపోయాడు అనిరుద్ర. కోటా ఏమిటి? ఇదేమైనా రేషనా? అనుకుని చేసేది లేక అటు తిరిగి పడుకున్నాడు.

అలా మొదలైంది వాళ్ళ దాంపత్యం.

అర్పిత, మంచి అమ్మాయే. కానీ మూడీ. ఎప్పుడే ఆలోచన వస్తుందో తెలియదు. పోనీ డాక్టరికి చూపిద్దాం అని అంటే నేనేమైనా రోగిష్టిదాన్నా...వీ సంగతి చెప్తానుండు... అంటూ అతన్ని అర్థరాత్రి వరకు దూరంగా వుంచుతుంది. సైకియాట్రిస్ట్ దగ్గరికి వెళ్దామంటే నాకేమైనా మెంటలా అంటూ రివర్సవుతుంది. ఎప్పుడూ చిటపటలు.

అతను అవునంటె ఆమె కాదంటుంది.

ఆమె కాదంటె అతను అవునంటాడు.

చిన్న పిల్లల పోట్లాటలా సాగిపోతుంది వాళ్ళ కాపురం. అర్పిత ఆ వేళతో



అతడ్ని దూరంగా వుంచడం అతను చిన్న పిల్లాడిలా గొడవకి దిగడం.

ఇలాంటి పరిస్థితుల్లో అనిరుద్ర తన క్లోజ్ ఫ్రెండ్ వామనావతారానికి తన బాధ చెప్పుకుని మీదపడి బోరుమన్నాడు.

అతను అతి తెలివితో "అదేమిటి చెల్లెమ్మా...పాపం అనిరుద్ర అసలే అమాయకుడు" అన్నాడు. అంతటితో వూర్కోకుండా తన భార్యతో అర్పితకు చెప్పించాడు. ఆ విషయంలో అబ్బాయిని యిబ్బంది పెట్టొద్దని.

అంతె గల్ఫ్ యుద్ధమూ...రాబోయే మూడో ప్రపంచ యుద్ధమూ తనే ప్రారంభించింది అర్పిత.

"నా గురించి మా ఫ్రెండ్స్‌కు చెప్పి, వాళ్ళ భార్యలతో ఆ విషయాలు కూడా చెప్పిస్తావా?" అంటూ అతని మీద యుద్ధం ప్రకటించింది.

గత నాలుగైదు రోజులుగా ఆ యింట్లో గ్యాస్ మీద కుక్కర్ ఎక్కడం లేదు. ఎవరికి వారే ఆమరణ నిరాహార దీక్ష మొదలెట్టారు.

అలా మొదలై ఏం చేయాలో తోచక చివరికి ఓ నిర్ణయానికి వచ్చారు.

"నేను ఛస్తే నువ్వు సుఖంగా వుందామనుకుంటున్నావా? నిన్ను ఛస్తే సుఖంగా వుండనివ్వను. నా చావుకు కారణం నువ్వేనని రాసిపెట్టి మరీ ఛస్తానంది" అర్పిత.

"నేనూ డిటోనే" హెచ్చరించాడు అనిరుద్ర. ఇలా కాదనుకుని యిద్దరూ కలిసి చావాలని నిర్ణయించుకున్నారు.

అలా నిర్ణయించుకున్నాక యిద్దరి మనసులూ తేలికపడ్డాయి.

* * *

ఇద్దరు చావడమెలా? అన్నాడు అనిరుద్ర.

"చార్మినార్ ఎక్కి దూకి చద్దామా" అడిగింది అర్పిత.

"నాకు ఓ.కె.నే" అన్నాడు అనిరుద్ర.

"ముందు నేను దూకగానే ఆ తర్వాత నువ్వు మనసు మార్చుకుని దూకకపోతే" సందేహం వెలిబుచ్చింది.

"పోనీ హుస్సేన్‌సాగర్‌లో దూకి చద్దాం" అన్నాడు అనిరుద్ర.

"ఆ కంపు నీళ్ళకు నేను చచ్చి... లక్కీగా నువ్వు బ్రతికితే! పైగా నాకు ఈత రాదు. నీకు వస్తుంది" తన డౌట్‌ని క్లారిఫై చేసుకోవడానికి అడిగింది అర్పిత.

"అలా కాదు...ఇంట్లో బెడ్రూంలో

రెండు సీలింగ్ ఫాన్లు వున్నాయి. ఇద్దరం ఒకేసారి ఉరివేసుకుందాం...స్టూళ్ళు ఒకేసారి తన్నేస్తే సరి" అన్నాడు అనిరుద్ర.

ఆ ఐడియా ఇద్దరికీ వచ్చింది.

* * *

"ఎలాగూ చస్తున్నాం...మూడ్రోజుల నుంచి పుద్దు లేదు. ఇప్పటి వరకు కొట్టుకు చచ్చాం...ఈ ఒక్క రోజైనా బాగుండి చద్దాం...మన కోరికలు అంటే నా యిష్టాలు నువ్వు నీ యిష్టాలు' నేను తీరుస్తా" అంది.

ఆ ప్రపోజల్ యిద్దరికీ నచ్చింది.

* * *

"ముందు తాజ్‌కు వెళ్ళి నీకిష్టమైన రవ్వ దోశ తిందాం" అంది అర్పిత.

"ఊహు...నీ కిష్టమైన పూరీ తిందాం" అన్నాడు అనిరుద్ర.

మళ్ళీ కాసేపు ఇద్దరు "ఊహు"లు అనుకున్నాక రెండూ తినాలని నిర్ణయించుకున్నారు.

తాజ్‌కు వెళ్ళి యిద్దరూ ఎసి డైనింగ్ హాలులో కూచుని, ఒకరికొకరు కొసరి తినిపించుకున్నారు.

తర్వాత...అక్కడ్నుంచి సంతోష్‌లో సినిమాకి వెళ్ళాలనుకున్నారు.

"నీ కిష్టమైన చిరంజీవి సినిమాకు వెళ్దాం" అన్నాడు అనిరుద్ర.

ఉహు నీకిష్టమైన నాగార్జున సినిమాకు వెళ్దామంది.


మళ్ళీ కాసేపు ఆ విషయం మీద వాదోపవాదాలు చేసుకుని ఆ యిద్దరు సినిమా కాకుండా ఇద్దరికీ కామన్‌గా యిష్టమైన సుమన్ సినిమాకు వెళ్ళారు.


అతనికిష్టమని ఆమె మల్లెపూలు జడలో పెట్టుకుంది. కవకాంబరం కలర్ చీర కట్టుకుంది. అతని కిష్టమైన పెర్‌ఫ్యూమ్ వాడింది. అతని కిష్టమైన విధంగా సినిమా హాలులో తన తలని అతని భుజం మీద ఆన్చింది.

అతను మురిసిపోయాడు. ఆమె తలను అలా నిమురుతూ వుండిపోయాడు. ఇంట్రరెవ్‌లో ఆమె కిష్టమైన చిప్స్ తెచ్చాడు. ఆమె కిష్టమైన మజా కూల్‌డ్రింక్ తెచ్చాడు.

సినిమా చూసి యిద్దరు స్కూటర్ మీద యింటికి బయల్దేరారు.

స్కూటర్ మీద ట్యాంక్ బండ్





మీద వెళ్తుంటే భార్య తన నడుం చుట్టూ చేతులు వేసి తన భుజం మీద తలవాల్చడం యిష్టం.

చివరిసారి కదాని...అలానే చేసింది అర్పిత.

ఓ వైపు చల్లగాలి రివ్వున వీస్తోంది. వెనక చల్లగాలిని సైతం వేడెక్కించే చెలిగాలి అలా గాలిలో తేలిపోతూ యింటికి వెళ్ళారు.

అక్కడ యింట్లో

* * *

మంచం మీద తెల్లటి బెడ్‌షీట్. మల్లె పూలు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి. అగరొత్తుల సువాసన...నీలంరంగు బల్బు వెలుతురు...కిటికీలో నుంచి చందమామ వెలుతురు...

గదంతా ప్రశాంతంగా వుంది. టేబుల్ మీద రెండు చీరలు...

ఆ రాత్రిని సంపూర్ణంగా అనుభవించి, ఆ తర్వాత ఉరేసుకుని చనిపోవడానికి.

ఆమె ట్రాన్స్‌పరెన్సీ నైటీతో పాలగ్లాసుతో లోపలికి వచ్చింది. అతను ఆమె కెదురు వెళ్ళాడు. సిగ్గుతో పాలగ్లాసు అతనికి అందించి, ఆమె కిందికి వంగి అతని పాదాలకు రెండు చేతులు ఆన్చింది. మనసులో ఫస్ట్ అండ్ లాస్ట్ అనుకుంది. అతను లేవనెత్తి, నైటీ ముడి విప్పాడు. సింగిల్ పీస్ నైటీ కిందికి జారింది. ఆత్రంగా అతను ఫస్ట్ అండ్ లాస్ట్ అనుకున్నాడు.

అంతే ఆమె పాలరాతి శిల్పం...వెన్నతో చేసినట్టున్న ఆమె హృదయ భాగం...వెన్నని... వెన్నెలను రంగరించి నట్టున్న ఆమె నడుం...ఆపై మరింతగా విశాలమైన కింది భాగం...

•

అతని ఒంట్లో వెచ్చని వేడి...

వేడి నిట్టూర్పులు చలిగాలిని సైతం లోపలికి రానివ్వడం లేదు. ఇద్దరూ దేవతా వస్త్రాలతో...

అతను...ఆమె...

ప్రకృతి...పురుషుడూ...

అతను తన పెదవులతో ఆమె అణువణువు అద్దుతూ అందులోని మాధుర్యాన్ని చవి చూస్తుంటే, ఆమె అతని శరీరాన్ని తన చేతులతో చుట్టేసింది. క్షణాలు నిర్ఘాంతపోయి... వెంటనే కాలంలో కరిగిపోయాయి.

అనుభూతులు అబ్బురంగా చూసి వాళ్ళ గుండెల్లో పదిలంగా వుండిపోయాయి.

అనుభవాలు నక్షత్రాలయ్యాయి.

అపురూపం...ఆ రాత్రితో కలిసి మెలిసి మురిసిపోయింది. వాళ్ళ సంగమం చూసి

కొద్ది క్షణాలు...నిమిషాలు...శృంగార యుద్ధానంతరం...ఒకరిని జయించిన ఆనందం మరొకరిలా...ఇద్దరు విజేతలే అక్కడ.

అనుభూతితో అలాగే కరుచుకుని పడుకున్నారు. గాలి కూడా చొరబడకుండా.

* * *

కోడి కూసింది.

అనిరుద్ర నిద్రలేచి కంగారుగా చుట్టూ చూసాడు. పక్కన అర్పిత లేదు. తమ ఒప్పందం ప్రకారం అర్ధరాత్రి అన్ని కోరికలు తీర్చుకుని చచ్చిపోవాలి.

అర్పితా...భయంగా కేకేసాడు సీలింగ్ ఫ్యాన్ వంక చూస్తూ.

"వస్తున్నానండి" తలార స్నానం చేసి జడకు టవల్ చుట్టుకుని కొంగు నడుంకి బిగించి కాఫీ కప్పుతో కిచెన్‌లో నుంచి వచ్చి "శ్రీవారికి శుభోదయం" అంది కాఫీ కప్పు అందిస్తూ.

"మరి...మనం" అన్నాడుఆ ఆశ్చర్యంలో నుంచి ఆనందంలోకి వస్తూ.

"గిల్లి కజ్జాలకన్నా, ఆమెచ్యూర్ భావాలకన్నా...దగ్గరితనం...అభిమానం ఎంత అద్భుతంగా వుంటుందో నిన్ననే తెలిసింది. ఒకరి నొకరం అర్థం చేసుకుంటే ఆ కాపురం ఎంత అర్థవంతంగా వుంటుందో అర్థం అయింది. తీరని కోరిక తీరినవేళ...మనిద్దరం ఒకటయ్యాం. ఇంక వేరయ్యే ప్రసక్తి లేదు. ఆ రెండు చీరలను తగలబెట్టేసాను. సీలింగ్ ఫ్యాన్లు కూడా వద్దు మన బెడ్‌రూంలో. ఎ.సి. పెట్టించండి" అంది.

ఆ తర్వాత యింకేం మాట్లాడొద్దు అన్నట్టు తన పెదవులతో అతని పెదవులు మూస్తూ.

నిన్నటి అనుభవంతో నా మనసు లోనూ అలాంటి ఫీలింగ్ కలిగిందని అతను మాటలతో చెప్పలేదు. తన చేతులను ఆమె నడుం చుట్టు వేసి దగ్గరికి లాక్కుని చేతలతో చెప్పాడు.

వేకువ కూడా వాళ్ళకి వెన్నెల రాత్రయింది.

●